
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 229 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 19 జూలై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 229 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 19 july 2024 PAGES : 8 PRICE : 3/-


# 'కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

- రైతు రుణమాఫీకి ప్రాతిపదిక రేషన్ కార్డు కాదు... దొంగమాటలు నమ్మకండి
- రైతు రుణమాఫీలో దేశానికే తెలంగాణ ఆదర్శం కావాలి!
- ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తాం
- మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది
- రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా
- రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడి
- రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అన్న ముఖ్యమంత్రి
- సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారులు సహకరిస్తారని వెల్లడి
- కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందన్న సీఎం



హైదరాబాద్

రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని... పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు రూ.1 లక్ష వరకు రుణమాఫీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక అని అసత్యాలు, అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కానీ రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే కొలబద్ద అన్నారు.

తెలంగాణలో రైతు రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు. తెలంగాణ సచివాలయంలో గురువారం - మిగతా3లో

## ఈ నెల 23 నుంచి శాసనసభ సమావేశాలు

- 25 లేదా 26న బడ్జెట్..!
- పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం
- ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం
- యే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు



## మరో ప్లాన్‌లో బీజేపీ నేతలు

- రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్.
- కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు.
- మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది.
- రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్
- భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేసాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్. కాంగ్రెస్ పార్టీ ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు. మొత్తం రాజకీయం ఈ రెండు పార్టీల మధ్యే సాగుతోంది. కానీ మరో కీలకమైన పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ ఆకర్ష్ రాజకీయాల్లోకి రావడం లేదు. మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది. - మిగతా3లో




## అభ్యర్థుల వివరాలు బహిర్గతం కాకుండా చూసుకోవాలి




- నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు!
- జులై 20 మధ్యాహ్నం 12 గంటల్లోపు నీట్ ఫలితాలు విడుదల చేయండి
- ఫలితాలను అధికారిక ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశం
- ఫలితాలు ప్రకటించాలంటూ ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ నిర్ణయం

## పీర్జాదిగూడ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 19** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 19 మంది కార్పొరేటర్ ల బృందం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు నగర మేయర్ పై అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ పీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మలి పెద్ది సుధీర్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ మల్లి పెద్ది శరత్ చంద్రారెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డిలతో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ ను కొట్టుకుంటూ బూతులు తిడుతున్న జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై యాదగిరి అత్యుత్సాహం

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జులై 18** రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నందుకు చాలన్ లు వేయాలి కానీ..ఇలా బూతులు తిడుతూ చేయి చేసుకోవడం ఏంటని మండి పడుతున్న వాహన దారులు నిన్న గండి మైసమ్మ నుండి నర్సాపూర్ వెళ్ళే దారిలో ఓ లారీ డ్రైవర్ ను కొట్టుకుంటూ బండ బూతులు తిడుతున్న జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై యాదగిరి లారీ సాంకేతిక సమస్య తో ఆగింది అంటే కూడా వినకుండా నో పార్కింగ్ లో వాహనం నిల్పినందుకు కొడుతూ బూతు పురాణం అందుకున్నాడు సదరు ఎస్సై పక్క రాష్ట్రాల డ్రైవర్ల కు ఇంత మంచి మర్యాద ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం కొద్దిగా వీరికి ట్రైనింగ్ ఇచ్చి విధుల్లోకి పంపించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు వాహన దారులు... పిల్లి పాలు తాగేటప్పుడు కళ్ళు మూసుకొని తాగుతుంది నన్ను ఎవరూ చూడలేదు అనుకుంటుందంట అలా ఉంది ఈ పోలీస్ ఆఫీసర్ వ్యవహారం ఒక బాధ్యత గల పోలీస్ ఆఫీసర్ నుండి తప్పు చేసిన వారిని రూల్ ప్రకారం గా చాలన్ రాయాలి లేదా వాహనము సీజ్ చేయాలి బండి ఆపిన వెంటనే నడిరోడ్డు పైన బండి ఆపకుండా ఏ డ్రైవర్ అయినా లెఫ్ట్ తీసుకొని కొంచెం ముందుకెళ్లి ఆపడం డ్రైవర్ ఒక నిబంధన నియమాలు బండి ఆపిన వెంటనే ఆపలేదని డ్రైవర్ ని పట్టుకొని ఇష్టమైన బూతులు తిడుతూ చేయిచేసుకోవడం మిగిలిన బాధ్యతగల పోలీసులకు తలంపు పని చేశారు. ఏమయ్యా పోలీస్ ఆఫీసర్ చదువుకొని పోలీస్ ఆఫీసర్ అయినావా లేకుంటే పశువుల కాశి నేరుగా పోలీస్ జాబు వచ్చిందా వయసు వస్తే సరిపోదు పోలీస్ ఆఫీసర్ అయితే సరిపోదు





కొంచెం క్రమశిక్షణ బాధ్యత వ్యక్తిగా వివరించడం కూడా అంతే ముఖ్యం నువ్వు చేసిన పని వల్ల మీ తోటి ఆఫీసర్లు ఈరోజు ఇటువంటి ఆఫీసర్ మన పోలీస్ స్టేషన్ లో ఉన్నారా అని సిగ్గు తో తలవంచుకోవాల్సి వస్తుందని పోలీస్ వ్యవస్థకు మచ్చ అని భావిస్తున్నారు.

వెలుగు

శుక్రవారం 19
జూలై 2024

# బాల్య దశ నుండే యోగాను అలవర్చుకోవాలి





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 18** బాల్య దశ నుండే యోగాను దిన చర్యలో ఒక భాగంగా అలవర్చుకోవాలని అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ప్రముఖ యోగాచార్య డాక్టర్ టి వెంకట రాజయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగంగా నిలిచిపోయిందన్నారు. ప్రపంచ దేశాలన్నీ యోగాను అనుసరిస్తున్నాయంటే యోగాలో దాగివున్న ఆరోగ్యపరమైన అంశాలే కారణమన్నారు. యోగ అనేది శారీరక పరమైన అభ్యసనం మాత్రమే కాకుండా మనో వికాసం తో పాటు ప్రశాంతతకు దోహదపడుతుందన్నారు. యుఎన్ఓ అధికారి కంగా గుర్తించడమే యోగ విశిష్టతను తెలుపుతుందన్నారు. అనంతరం వెంకట రాజయ్యను పాఠశాల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య పూల నాగయ్య యోగేశ్వరరావు రావుల సత్యనారాయణ రెడ్డి పసుపులేటి నరేంద్ర స్వామి సైదులు సత్యనారాయణ స్వర్ణలత వేణు సుధారాణి రాధిక ప్రసన్న హేమలత కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

### టి పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆధ్వర్యంలో

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**రుణమాఫీ తో తెలంగాణ రైతుల్లో ఆనందోత్సాహాలు**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 18** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామి లో భాగంగా రుణ మాఫీ ప్రకటన చేయించడంతో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణంలో టీ పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేసిన సందర్భంలో చరిత్ర లో నిలిచి పోతారు అని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం తో రైతుల్లో ఆనందం నెలకొందని తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుండి 2023డిసెంబర్ 9 మధ్య కాలంలో రుణాలు పొందిన రైతులు ఈ పథకానికి అర్హులు అని పేర్కొన్నారు. అసలు తో పాటు వడ్డీకి కూడా రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యం రెడ్డి,కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబ్ పాషా టీ పీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా సేవ దళ్ అధ్యక్షులు అందె



మారుతీ,జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, అసెంబ్లీ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ ఆనంద్ రెడ్డి మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపల్లి గణేష్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా మత్స్య శాఖ అధికారులు మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలి

**గంగ పుత్ర సంఘాల మండల అధ్యక్షుడు కంతి హరి కుమార్**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూలై 18** జగిత్యాల జిల్లా మత్స్యశాఖ అధికారులు నిబద్ధత తో పనిచేసి మత్స్యకారుల అభివృద్ధికి పురోగతికి తోడ్పడాలని మెట్ పల్లి గంగ పుత్ర సంఘాల మండల అధ్యక్షుడు కంతి హరి కుమార్ అన్నారు. గురువారం ఆయన మెట్ పల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా మత్స్య శాఖ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని మండిపడ్డారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో జిల్లాలోని ఆయా సొసైటీల నుండి అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడ్డ అప్పటి ఫిషరీస్ ఏడి రాణా ప్రతాప్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆయన స్థానంలో జిల్లా మత్స్యశాఖ ఏడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దామోదర్ ఆయన బాటలోనే నడిచి అవినీతికి పాల్పడ్డారని దర్యాప్తులో పురోగతి లేకపోవడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆయన పై సరైన అభియోగాలతో హైకోర్టులో పిటిషన్ వేసి ఆయనను సస్పెండ్ చేయించారని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధికి వంద శాతం రాయితీ పై చేప పిల్లల పంపిణీ కి చర్యలు చేపట్టిందని దీంతో గంగ పుత్రుల లో ఆశలు చిగురుస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో చేప పిల్లల విత్తన కేంద్రం లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని అధికారులు.. ప్రతి ఏటా ఆంధ్ర లాంటి సుదూర ప్రాంతాల నుండి చేప పిల్లలను దిగుమతి చేసుకొని చెరువుల్లో వదులుతుంటారని, దీంతో ఆక్సిజన్ అందక వేలల్లో చేపలు మృత్యువాత పడుతుండడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దీనిని ప్రభుత్వం ప్రధాన సమస్యగా పరిగణించాలని కోరారు. అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేని నిరుపేద మత్స్యకారులేందరో జిల్లాలో చేపల వేట పై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రతి ఒక్క మత్స్యకారుడు ఆర్థిక సామాజిక ప్రయోజనాలు పొందాలంటే ప్రభుత్వం క్షేత్రస్థాయి పెట్టుబడులతో మత్స్యకారులను ప్రోత్సహించాలని అలాగే సాంకేతిక సేవలను అందించడం ద్వారా తోడ్పాటు నందించాలని అధికారులను ప్రభుత్వాన్ని కోరారు



# ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఆశ వర్కర్లకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలి**

**– సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి జూలై 18** ఆశా వర్కర్లకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి కొప్పుల శంకర్ జిల్లా కమిటీ సభ్యులు కదిరే రమేష్ లు మాట్లాడుతూ. ఈ నెల 23న జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే అసెంబ్లీలో ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అలాగే గత 2023 సంవత్సరంలో 15 రోజులు సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ప్రతి నెల రెండవ తేదీన ఆశా లకు పారితోషికాలు చెల్లించాలన్నారు. ఆశా లకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే



ఉపసంహరించుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 50 లక్షల ఇన్సూరెన్స్, ఐదు లక్షల రిటైర్ బెనిఫిట్స్, తదితర సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో సమస్యలు పరిష్కారం చేయనట్లయితే దశలవారీగా ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకురాళ్లు తాడూరి లత, కాలేశ్వరం పుష్పలత, జంగా రమ, ఏడుముల సుజాత, ముషం విజయలక్ష్మి, ఇల్లందుల సుమ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న ఇల్లెందులో జరిగే ఇఫ్టూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 18** ఈ నెల 21న ఇల్లెందులో నిర్వహించనున్న తెలంగాణ ఐదవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటారు వర్కర్స్ ఫెడరేషన్(ఇఫ్టూ) ఆధ్వర్యంలో మహాసభకు సంబంధించిన పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలేరు సిద్దేశ్వర స్వామి టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్(ఇఫ్టూ) అధ్యక్షుడు ఎగ్గిడి ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మోటారు రంగంలో పనిచేస్తున్న కార్మికులు(డ్రైవర్ లు)ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం భవిషత్ కర్తవ్యాలను రూపొందించుకొని యూనియన్ ను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని కావున పెద్ద ఎత్తున అన్ని రంగాల మోటారు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కొరుటూరి బాలరాజు మారగాని మధు చిమ్మి వెంకటేష్ చిమ్మి బాలకృష్ణ పుప్పాల రాజేష్ గణపురం మహేష్ పుప్పాల బీరప్ప కందుల పరశురాములు ఇఫ్టూ జిల్లా నాయకుడు పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన మానాయికుంటకు చెందిన తల్లి బిడ్డ క్షేమం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జూలై 18** నిండు గర్భిణీ కి పురిటి నొప్పులు రావడంతో అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో అంబులెన్స్ లోనే మహిళా ప్రసవించిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలోని మానాయికుంట గ్రామంలో చోటుచేసుకుంది. మానాయి కుంట గ్రామానికి చెందిన మెరుగు మానస 21 పురిటి నొప్పులు వస్తుండగా 108 అంబులెన్స్ ఫోన్ చేయగా సమయానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది గర్భిణీ తో ఉన్న మహిళను సూర్యాపేట మాత శిశు కేంద్రానికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో యార్కరం గ్రామం వద్ద మొదటి కాన్పులో పండంటి పాప జన్మించింది తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తదుపరి చికిత్స కొరకు సూర్యాపేట లోని మాతా శిశు కేంద్రానికి తరలించినట్లు 108 పైలెట్ లాధినేని సోమేశ్వర్ ఈ.ఎం.టి.రంజిత్ తెలిపారు. అంబులెన్స్ లో సురక్షితంగా వైద్యం అందించి డెలివరీ చేసిన 108 సిబ్బంది ని పలువురు అభినందించారు.

## రైతుల రుణ మాఫీ పట్ల ఆలేరు లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 18** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ లో భాగంగా గురువారం మొదటి విడత కు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టినందున యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవన్ నందు కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఏజాజ్ డిసిసి మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ చింతలపాని శ్రీనివాసరెడ్డి సింగల్ విండో డైరెక్టర్ కట్టెకొముల సాగర్ రెడ్డి ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి మాజీ ఎంపిటిసి జైనుద్దీన్ ఎమ్మెస్ విజయ్ కుమార్ ముదిగొండ శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి వల్లెపు ఉప్పలయ్య కూళ్ళ నర్సిహులు వట్టి పల్లి రాజు జుకంటి రమేష్ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ కలకుంట్ల లోకేష్ సత్యం అంగడి ఆంజనేయులు రాపల్లి విక్రమ్ దీపికా బిళ్ళ సుధాకర్ సలీం కాసుల భాస్కర్ సుక్క రామస్వామి బరిగ శీను వెంకట్ రెడ్డి అయిలి భార్గవ్ పర్శ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ కోసం.. 'పాక్ ఆర్మీ' ఉగ్రవాద శిక్షణ

**ముజఫరాబాద్ :** భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు మరింతగా ప్రోత్సహించే విధంగా పొరుగునున్న దాయాది దేశం పాకిస్థాన్ వ్యవహరిస్తుంది. అందుకోసం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని కోట్లి ప్రాంతంలో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసింది. ఈ శిబిరాల్లో యువతకు పాకిస్థాన్ ఆర్మీ స్వయంగా శిక్షణ అందిస్తుంది. భారత్‌లోకి ప్రవేశించడంతోపాటు ఉగ్రవాదులుగా అక్కడ ఎలా మసులుకోవాలనే విధంగా వారికి తర్ఫీదు ఇస్తుంది. ఇక ఈ శిక్షణ కోసం ఆర్మీకి చెందిన మాజీ సైనికులతోపాటు కమాండెంట్‌ను వినియోగిస్తున్నట్లు సమాచారం.

**చొరబాట్లకు ఇదే మంచి సమయం...**

వర్షా కాలం కావడంతో జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లోని నదులు, వాగులు పొంగి ప్రవహిస్తుంటాయి. దీంతో ఇదో మంచి అవకాశంగా చొరబాటుదారులు భావిస్తుంటారు. భారత్‌లో ప్రవేశించేందుకు జమ్మూ డివిజన్‌లోని పర్వత ప్రాంతం అత్యంత అనువైనదని చొరబాటుదారులు విశ్వసిస్తారు. తద్వారా భారత్‌లోకి వారు సులువుగా ప్రవేశిస్తారు. అయితే ఆ యా ప్రాంతాల ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తే.. చోరబాటుదారులను కనిపెట్టడం కష్టమని ఓ అభిప్రాయం సైతం పాక్ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. అంతేకాదు.. డ్రోను సైతం ఈ చొరబాటుదార్లను గుర్తించే లేవనే ఓ అంచనాలో సైతం పాక్ భావిస్తుందని తెలుస్తుంది. ఇక పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన తన ఉగ్రవాదులు, మాజీ ఎస్ఎస్‌జీ (స్పెషల్ సర్వీస్ గ్రూప్) సభ్యులతోపాటు కిరాయి సైనికులకు చెందిన ఒక్కో గ్రూపుకు రూ. లక్ష నగదు ఇచ్చి భారతదేశానికి పంపుతోంది.

# రుణమాఫీతో రైతు కళ్ళల్లో ఆనందం

రుణమాఫీ రాష్ట్ర,దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం..
ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి సిఎం రేవంత్ రెడ్డి మాత్రమే దక్కుతుంది..
ఆదర్శ రైతుతో ప్రణవ్ బైక్ ర్యాలీ ద్వారా రైతు వేదికకు చేరిక.
మాట ఇచ్చామంటే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ.
గతంలో వైఎస్ఆర్,ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ.
పంద్రాగస్టు వరకు 2 లక్షల పూర్తి రుణమాఫీ చేసి తీరుతాం.
హుజురాబాద్ రైతుల,కాంగ్రెస్ పార్టీ పక్షాన సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు.
రుణమాఫీ ప్రారంభం కాగానే చిరుజల్లులు తో దీవించిన వరుణుడు.
వదంతులు ప్రతిపక్షాల కుట్ర,రుణమాఫీ అర్హులైన అందరికీ చేస్తాం.




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి జులై :18** వ్యవసాయం దండుగా అన్న నానుడు నుంచి వ్యవసాయం ,వ్యవసాయం చేసే రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ అని,రైతుల కళ్ళల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. రైతులకు రుణమాఫీ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనే ఆదర్శ రైతుని స్వయంగా ప్రణవ్ బైక్ పై వెంటబెట్టుకుని,100 మంది రైతులతో భారీ బైక్ ర్యాలీగా రైతు వేదికకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించే టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు,లక్ష లోపు ఉన్న రైతుల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వం 7 వేల కోట్లను రైతుల అకౌంట్ల లో జమ చేసిందని తెలిపారు .అనంతరం రైతులతో కలిసి స్వీట్లు పంచుతూ బాణాసంచా కాల్చి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు,రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.దేశ,రాష్ట్ర చరిత్రలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏకకాలం లో 31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తప్ప ఏ ప్రభుత్వాలూ ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చగా రుణమాఫీ పేరుతో కాలయాపన చేసి పూర్తిగా రుణమాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకున్నారని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ రాగానే చెప్పిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని

,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఆగస్టు 15 లోపు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికీ చేస్తామని అన్నారు.గత ప్రభుత్వాలు 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అన్నింటినీ అధిగమించి 7 నెలల్లో రైతులకు ఇచ్చిన మాట తప్పవద్దనే ఉద్దేశం కొద్ది సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇటు రైతుల సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తుందని అన్నారు.ఇప్పటికే ఆరు గ్యారెంటీ లు ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని రుణమాఫీ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని వారు అన్నారు.లక్ష వరకు ఉన్న రుణాలను గురువారం రోజు సాయంత్రం వరకు వారి అకౌంట్ లలో డబ్బులను ప్రభుత్వం వేస్తుందని,రెండవ విడుతలో లక్షా 50 వేల రూపాయల వరకు ఉన్న రుణాలను ఈ నెలాఖరులోగా మాఫీ చేస్తామని,పంద్రాగస్టు వరకు రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పారు .రుణమాఫీకి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత బ్యాంకు వెళ్లి అక్కడ తమ యొక్క సమస్యను పరిష్కారం చేసుకొనటానికి నోడల్ ఆఫీసర్ ఉంటాడని అక్కడ తమ యొక్క సమస్యను తీర్చుకోవాలని సూచించారు .రుణమాఫీ విషయంలో రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు.

# ‘కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

**-మొదటిపేజీ తరువాయి**

వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థికశాఖ నగదు జమ చేసిందని తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఆగస్టు 15లోపు నగదు జమ చేస్తామని చెప్పారు. మూడో విడత రుణమాఫీకి రూ.15 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు వివరించారు.పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ దేశానికి తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఉండబోతుందని ఉద్ఘాటించారు. ఎనిమిది నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




**‘కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం..**

“కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైంది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. తొలి విడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ. తొలి విడత రైతుల ఖాతాల్లో 6,098 కోట్లు జమ చేస్తున్నాం. రైతుల అప్పులు రూ.2 లక్షల వరకు చెల్లిస్తామని హామీ ఇచ్చాం. రెండో విడతలో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేస్తాం. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తాం. రేషన్‌కార్డు ప్రామాణికంగా రుణమాఫీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. రుణమాఫీకి ప్రామాణికం పాస్ పుస్తకమే.. రేషన్‌కార్డు కాదు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజు డిసెంబర్ 9. తెలంగాణ కల సాకారం చేసిన సోనియా జన్మదినం డిసెంబర్ 9. డిసెంబర్ 9 అనేది మనందరికీ పండుగ రోజు” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనని మరోసారి రుజువైందన్నారు. రైతు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా... ఎన్ని సవాళ్లు ఎదురైనా రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. నాడు తెలంగాణ ఇచ్చి సోనియా గాంధీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం రుణమాఫీ అమలును నెరవేర్చిందన్నారు.

బీఆర్ఎస్ 2014లో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, 2018లోనూ అదే హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ అమలు చేయలేదని విమర్శించారు. కానీ మనం ఎనిమిది నెలల్లో మాటను నిలబెట్టుకున్నామన్నారు. తద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. తన జీవితంలో ఇది మరుపురాని రోజు అన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతులు తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

వరంగల్ సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది తొలి విడత మాఫీ మాత్రమేనని, ఆగస్టులోగా రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న అన్నీ మాఫీ చేస్తామన్నారు. తాను ఢిల్లీకి వెళ్లి, ఈ నెలాఖరులో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఏ వరంగల్ గడ్డ మీద రుణమాఫీ మాట ఇచ్చామో... ఆ మాట నిలబెట్టుకున్న సందర్భంగా రాహుల్ గాంధీని పిలిచి సభ ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుందామన్నారు.

**రాజీనామా అడగం... ఎందుకంటే మీరెలాగు పారిపోతారు**

‘రైతులకు రుణమాఫీ చేశామని, అయినా మేం రాజీనామా చేయమని అడగడం లేదు. ఎందుకంటే మీరు ఎలాగూ పారిపోతారని మాకు తెలుసు’ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మీలాంటి బూటకపు మాటలు గాంధీ కుటుంబం ఇవ్వదని... ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు.

**11.50 లక్షల రైతుల ఖాతాల్లోకి నిధులు**

ఈరోజు రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేసింది. రూ.1 లక్ష వరకు రుణం ఉన్న వారికి నిధులు జమ చేసింది. రైతు ఖాతాల్లోకి రూ.7 వేల కోట్లు జమ చేసింది. ఈ నెలాఖరు లోపు లక్షన్నర రూపాయల వరకు రుణమాఫీ చేయనుంది. ఆగస్ట్ దాటకముందే రూ.2 లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది.

# ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి..

**-మొదటిపేజీ తరువాయి**

సొమ్మును రికవరీ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2 లక్షలతో కలిపి మొత్తంగా ఏ రైతూ బ్యాంకులకు అప్పు ఉండకూడదన్నారు.

పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, తాను రైతు రుణమాఫీ గ్యారెంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తు.చ తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నామన్నారు. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అన్నారు. కార్పోరేట్ బ్యాంకింగ్ చరిత్రలోనూ ఇంతలా ఒకేసారి జరగలేదన్నారు.

రుణమాఫీ నిధులు విడుదల

తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారమే రైతు రుణమాఫీని విడుదల చేశారు. ఈరోజు( గురువారం) తెలంగాణ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేసినట్లు ప్రకటించారు. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకుంటున్నారు. ఈ నెలాఖరుకు లక్షన్నర రూపాయలు, ఆగస్టు 15 నాటికి 2 లక్షల వరకు రుణాబకాయిలను రైతుల తరపున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ప్రణాళిక చేసింది.

రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫేస్ -1 కింద 18న రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకుంటున్నారు.రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది.

రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు.

## ఈ నెల 23 నుంచి శాసనసభ సమావేశాలు..



**హైదరాబాద్ :** శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్‌ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు అధికారులు.

## రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు

**-మొదటిపేజీ తరువాయి**

మండిపడ్డారు. 40 లక్షలకు పైగా రైతులు రూ.1 లక్ష రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ ప్రభుత్వం, రుణమాఫీతో పోలిస్తే పావువంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం లక్ష లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని, దీంతో 35 లక్షల మంది వరకు రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. 2018లో 37 లక్షల మందికి 19 వేల కోట్లకు పైగా మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మరో ప్లాన్‌లో బీజేపీ నేతలు

**-మొదటిపేజీ తరువాయి**




పిలిచినా ఎవరూ రారని సైలెంట్ గా ఉంటున్నారా లేకపోతే కీలక నేతలకు కేంద్ర మంత్రి పదవులు రావడం. ఇతర నేతలకు రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. అయితే తెలంగాణ రాజకీయ పరిణామాల పట్ల పూర్తి స్పష్టతతో ఉన్న బీజేపీ కేంద్ర పార్టీ పెద్దలు.. ఎలాంటి దూకుడు అవసరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. పార్టీలో చేరికలపై పెద్దగా దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని సంకేతాలు ఇచ్చిందంటున్నారు. ఎందుకని ?భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు ఎవరు ఎప్పుడు పార్టీ వీడిపోతారోనన్న టెన్షన్ ఉంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఎప్పుడు వచ్చి చేరిపోతానన్న టెన్షన్ ఉంది. అక్కడ వెళ్లిపోతారని బాధ అయితే ఇక్కడ చేరుతారన్న బాధ కూడా ఉంది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో మీటింగ్ పెట్టి పార్టీ నేతలకు భరోసా ఇస్తున్నారు. భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేసాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు. ఎమ్మెల్సీలు కూడా అదే చేస్తున్నారు. అయితే ఇక్కడ ట్విస్టేమిటంటే ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే రానీ ఎమ్మెల్సీ కానీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బీజేపీ వైపు చూడటం లేదు. అంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో పవర్ ఉండవచ్చు కానీ.. బీజేపీకి కేంద్రంలో పవర్ ఉంది. అయినా బీజేపీ వైపు చూడటం లేదు. ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు బీజేపీ కూడా ఆసక్తి చూపిస్తుంది. అందులో సందేహం ఉండదు. ఎమ్మెల్యేల చేరిక అంటే పార్టీకి బలమే. ఎమ్మెల్యేతో పాటు క్యాడర్ కూడా వస్తుంది. బీజేపీకి ఇప్పుడు ద్వితీయ శ్రేణి నేతల బలం అవసరం. కానీ అవకాశం దొరికినా ... మొత్తం ఎమ్మెల్యేలను కాంగ్రెస్ కు వదిలేస్తోంది కానీ.. తమ పార్టీలో చేర్చునేందుకు మాత్రం ప్రయత్నించడం లేదు. పార్టీలో చేరుతామని వస్తే బీజేపీ ఎవరినైనా చేర్చుకుంటుందేమో కానీ.. కాంగ్రెస్ తరహాలో ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. చేరుతామని వచ్చే వారి విషయంలో మాత్రం ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. కానీ రాజీనామాలు చేయాలని షరతు పెడతామని బండి సంజయ్ ప్రకటించారు మరో వైపు తెలంగాణ బీజేపీలో ఓ కీలక నేత కాంగ్రెస్ లోకి పోయేవారిని ఆపేందు . బీజేపీలోకి రావాలని లేకపోతే బీఆర్ఎస్ లోనే ఉండాలని హెచ్చరికలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ ఎమ్మెల్యేలు మాత్రం భయపడటం లేదు. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగిస్తే ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో సరి పెట్టుకోరు భారీ స్థాయిలో చేయాలనుకుంటారు. అయితే తెలంగాణలో గతంలో చేసిన ప్రయత్నాలు పూర్తి స్థాయిలో బెడిసికొట్టడంతో ఈ సారి పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. ఎదురు దెబ్బలు తినడం కన్నా.. జరుగుతున్న రాజకీయాన్ని చూసి సరైన సమయంలో ఎంటర్ అవ్వాలని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే కేంద్ర పెద్దలు కూడా పెద్దగా ప్రయత్నించవద్దని సంకేతాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. బీజేపీ సైలెంట్ గా ఉండటానికి మరో కారణం కూడా ఉందని అ?కోవచ్చు. ఎంత మంది బీఆర్ఎస్ లో చేరినా అది బీజేపీకే లాభం. ఎందుకంటే బీఆర్ఎస్ ఎంత బలహీనం అయితే... బీజేపీకి అంత లాభం అని రాజకీయం తెలిసిన వారికి ఎవరికైనా అర్థం అవుతుంది. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విషయం నిరూపించింది. బీజేపీ బలహీన పడిన ప్రతి చోటా ఆ పార్టీ డిపాజిట్లు కోల్పోయిన ప్రతీ చోటా బీజేపీ గెలిచింది. అందుకే బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత రేవంత్ రెడ్డి తీసుకుంటే మాకు అంత కంటే ఎక్కువ ఏమి కావాలన్న అభిప్రాయంలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. దరి దాపుల్లో ఎన్నికలు లేవు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినా బీజేపీ చేయగలిగింది చేస్తుంది. అందులో ఎలాంటి ఫలితాలు వచ్చినా అవి వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపవని ఇప్పటికే రికార్డులు చెబుతున్నాయి. అందుకే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత తీసుకుంటే.. పరోక్షంగా ఏమైనా సాయం చేసేందుకైనా రెడీగా ఉంటుంది కానీ అడ్డుకునే అవకాశాలు మాత్రం ఉండవని అనుకోవచ్చు. బీజేపీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరకపోవడానికి బీఆర్ఎస్ వైపు నుంచి పెద్దగా ఆసక్తి చూపించకపోవడానికి మరో కారణం కూడా ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే కేసీఆర్ కొన్నాళ్ల తర్వాతైనా బీజేపీతో కలుస్తారన్న నమ్మకం. కేసీఆర్ ఇప్పటికే ప్లాన్ బీ రెడీ చేసుకున్నారని అది బీజేపీ పంచన చేరడమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నిజం అయ్యే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇప్పుడు బీజేపీలో చేరినా ప్రాబ్లమేనని ఎమ్మెల్యేలు భావిస్తూ ఉండవచ్చు. అదే కారణంగా ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని చేర్చుకుని ప్రయోజనం ఏమిటని వారు కూడా అనుకుంటూ ఉండవచ్చు. మొత్తంగా బీజేపీ బిందాస్ రాజకీయం చేస్తుందని అనుకోవచ్చు. తెలంగాణలో ప్రస్తుతం ఏ సమస్యలూ లేని పార్టీ బీజేపీనే. కాంగ్రెస్ , బీఆర్ఎస్ యుద్ధంలో ఎవరు బలహీనపడిపోతే.. వారి బలం తమకే దక్కుతుందని బీజేపీకి అర్థమైపోయింది.

# సుచిత్రలో అజుద హాస్పిటల్స్ ప్రారంభించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జులై 18** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర లో డా. భరత్ కాంత్ రెడ్డి మడడి నూతనంగా ఏర్పాటు చేసిన అజుద హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి అజుద హాస్పిటల్స్ ని ప్రారంభించిన మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా.ఎస్. మల్లారెడ్డి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి రంగా రెడ్డి మాణిక్ రెడ్డి రాజి రెడ్డి శివాజీ రాజ్ ఎం. ఎస్.వాసు సంపత్ సుబ్రహ్మణ్యం వీరం శెట్టి సుధాకర్ హనుమంత్ నవీన్ మూర్తి నార్లకంటి దుర్గయ్య నార్లకంటి ప్రతాప్ నందు గౌడ్ శ్రీకాంత్ రెడ్డి నాగదీప్ గౌడ్ మానస్ మహేష్ ఈశ్వర్ రాజకుమార్ శివ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ బ్యాంకు కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

– ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 19** పీర్జాదిగూడ లోని బ్యాంకు కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం లో విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం మన కార్పొరేషన్ లోనే గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని ఇక్కడ ప్రతిష్ఠించిన పోచమ్మ తల్లి ఆశీస్సులతో కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పీర్జాదిగూడ గ్రామ పెద్దలకు గుడి కమిటీ సభ్యులకు తుంగతుర్తి రవి ధన్యవాదాలు తెలియజేస్తూ మేము పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా మీకు అన్ని విధాలుగా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు

## రైతుల బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్.



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 19** అప్పుల ఊబిలో కూరుకుపోయి పంట పెట్టుబడికి డబ్బులు లేక అవస్థలు పడుతున్న రైతాంగానికి సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయల రుణమాఫీ తో రైతు బాంధవుడుగా నిలిచారని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ ఘట్ కేసర్ మున్సిపాలిటీ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాల యాదవ్ ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ సింగల్ విండో చైర్మన్ రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ ఘట్కేసర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ కర్ర జంగమ్మ అబ్బసాని యాదగిరి యాదవ్ సీనియర్ నాయకులు కౌన్సిలర్ లు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవ పూర్ మండల విద్యాధికారి స్వదేశ గమన స్వాగత సన్మానం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జులై 18** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పిఆర్టియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో దేవనాయక్ మహాదేవపూర్ మండల విద్యాధికారి అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చినందుకు పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికా పర్యటన వ్యక్తిగత మైనప్పటికీ విద్య మీద మక్కువతో విద్యార్థులకు ఎంతో కొంత మేలు చేయాలని సదుద్దేశంతో అక్కడి పాఠశాలలను కూడా సందర్శించి పరిశీలించి వచ్చారని అక్కడ విద్యా వ్యవస్థ ఎలా అమలు అవుతున్నాయో వాటిని మన పాఠశాలలో క్షేత్రస్థాయిలో అనుసరించే విధంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి మహిళా ఉపాధ్యాయులు మహారాజ్ సునీత సరితా దేవి సర్వ సుల్తానా ఎల్కటి శరత్ రాజిరెడ్డి తిరుపతి రెడ్డి మహేష్ కోటయ్య ఎర్రయ్య మొండయ్య తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## దొంగే దొంగా దొంగా అన్నట్లుగా ఎర్రగడ్డ మాజీ సర్పంచ్ వ్యవహారం

పార్టీల మధ్య చిచ్చు పెడితే సహించం

ఎర్రగడ్డ అక్రమాల పై పొంగులేటి దృష్టికి తీసుకెళ్తాం



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి జూలై 18** గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తుంటే తన తప్పులు ఎక్కడ బయట పడుతాయోనని దొంగే దొంగా దొంగా అని అరిచిన చందంగా మాజీ సర్పంచ్ వ్యవహారం ఉందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో స్థానికులతో కలిసి బిఆర్ఎస్ నాయకుడు గడ్డం వీరభద్రం అధ్యక్షతన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలెపొంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి తీసుకుని వచ్చి ఆధారాలతో సహా పంచాయితీ కార్యదర్శి సుస్మిత పై జిల్లా కలెక్టర్ కు,జిల్లా పంచాయితీ అధికారికి ఎంపిడివో ఎంపీఓ లకు పలుమార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు గ్రామాభివృద్ధి విషయంలో గ్రామస్థులంతా ఐక్యమత్యంతో కార్యదర్శి అక్రమాల పై పోరాడుతుంటే తనకు సంబంధం లేని విషయంలో మాజీ సర్పంచ్ తల దూర్చడం సబబుకాదన్నారు. ఈ అత్యుత్సాహం చూస్తుంటే తన అవినీతి అక్రమాలు ఎక్కడ బట్టబయలవుతాయని గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉన్నదని ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్ పార్టీ కాదు కందాళ ఎజెంట్ వి..!**

కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్న సదరు మాజీ సర్పంచ్ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఎజెంట్ గా పని చేశాడని ప్యాకేజీ తీసుకుని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రచారం కూడా చేశాడని,కాంగ్రెస్ పార్టీకి ఓటు కూడా వేయలేదని దుయ్యబట్టారు. పంచాయితీలో చేసిన అవినీతి బయటపడకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీకి,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అంటిస్తూ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు అతని ట్రాప్ లో పడవద్దని విజ్ఞప్తి చేశారు .ఎర్రగడ్డ గ్రామంలో సోదర భావంతో ఉంటున్న ఆయా పార్టీల నాయకుల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నాడని తెలిపారు.

**కార్యదర్శి అవినీతి ఆగడాలు..!**

గ్రామంలో కార్యదర్శి చేసిన అక్రమాలకు బాధితుల ద్వారా వెల్లడించారు. విద్యుత్తు మీటర్ కళ్యాణ లక్ష్మి జనన మరణ ధృవీకరణ పత్రాల మంజూరుకు లబ్దిదారుల నుండి కార్యదర్శి వేల రూపాయలను బలవంతంగా వసూలు చేసినట్లు బాధితులు ఆరోపించారు. అడిగినంత ముట్ట జెప్పే వరకు ధృవ పత్రాలను ఇవ్వలేదని వాపోయారు. గ్రామ సభలకు హాజరు కాని కోరం ప్రజల సంతకాలను మల్టీ పర్పస్ వర్కర్ల తో ఫోర్జరీ చేయించి ఇష్టారాజ్యంగా తీర్మానాలు చేసిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఉపాధి హామీలో పని చేయకుండానే మల్టీ పర్పస్ వర్కర్లు వారి కుటుంబ సభ్యులకు మస్టర్ వేయించి వారి వద్ద నుంచి వేల రూపాయలను బలవంతంగా వసూలు చేశారని,అదే మల్టి పర్పస్ వర్కర్ తో మాజీ సర్పంచ్ ఇంట్లో మరుగుదొడ్లు కడిగించారని కన్నీటి పర్యంతమయ్యారు. కాగా పంచాయితీలో జరిగిన అవినీతి పై పంచాయితీ రాజ్ కమీషనర్ కు, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో టేకుమట్ల బాబు రావు మేడ వెంకన్న కుక్క వెంకన్న సోమన పల్లి వీరభద్రం సోమన పల్లి నరేష్ ఘంటా క్రాంతి పోలే పొంగు ప్రసాద్ మండలోజు ప్రభాకర్ గోవిందా అన్వేష్ బొడ్డు పల్లి కుమారి ఉప్పే నిరోషా గుంటి అమరావతి చీమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అంటరానితనం ప్రోత్సహిస్తోన్న యూపీ సర్కార్

ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం అంటరా నితనాన్ని ప్రోత్సహిస్తోందని ఏఐ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. యూపీ పోలీసు లు ముజ్ఫర్పూర్లో కన్వర్ యాత్ర మార్గంలో దారిపొడవునా వీధివెంబడి దుకాణాలు, హోటల్స్ యజమానుల పేర్లను ప్రదర్శించాలని కోరుతున్నారని అన్నారు. ఒక వర్గం లక్ష్యంగా యోగి ఆదిత్యానాథ్ నేతృత్వంలోని యూపీ సర్కార్ వ్యవహరించడం సరైంది కాదని ఓవైసీ హితవు పలికారు. ఇది రాజ్యాంగంలో అంటరానితనాన్ని ప్రస్తావించే ఆర్టికల్ 17 ఉల్లంఘన కిందకు వస్తుందని, దీన్ని తాము ఖండిస్తున్నామని చెప్పారు. యూపీ ప్రభుత్వం తన చేష్టల ద్వారా అంటరానితనాన్ని ప్రోత్సహించడం అమానుషమని ఆందోళన వ్యక్తం చేశారు. యూపీ సర్కార్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. యూపీ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసినప్పటి నుంచి ముజఫర్నగర్లోని దుకాణాలన్నింటిలో ముస్లిం ఉద్యోగులను తొలగించారని అన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 18** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పూల పెల్లి జనార్ధన్ రెడ్డి మాజీ మండల గ్రంధాలయ అధ్యక్షులు పాశం విష్ణువర్ధన్ పోగుల నర్సిరెడ్డి బాబు మహాజన్ గజ్జెల్లి రవి తాళ్లపెల్లి కృష్ణ బాలెంల అయోధ్య పయ్యావుల రమేష్ గూడెపు నరేష్ బాలెంల పరశురాములు గూడెపు పరమేశ్ చిత్తలూరి నరేష్ నవీన్ మందుల కిరణ్ బాలెంల మల్లేష్ నవీన్ భాస్కర్ రెడి బాలెంల బాబు బాలెంల రామకృష్ణ బాలెంల నర్సయ్య వరిగడ్డి లోకేష్ బోడ చింటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అడ్వకేట్స్ సహకారం గృహ నిర్మాణ సంఘం నామినేషన్ల ఉపసంహరణలు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 18** ఈనెల 23 న ది అడ్వకేట్స్ సహకారం గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ కరీంనగర్ కు జరగబోయే ఎన్నికలలో గురువారం నామినేషన్ల ఉపసంహరణ లు అనంతరం తుది పోరులో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి ఏ కరణ్ కుమార్ విడుదల చేశారు. ఎస్సీ /ఎస్టీ ఒక్క డైరెక్టర్ కు గాను 5 గురు నామినేషన్లు దాఖలు చేయగా ఇద్దరు ఉపసంహరించు కున్నారు రెండు మహిళా డైరెక్టర్ లకు ముగ్గురు పోటీలో ఉన్నారు జనరల్ కేటగిరీలో 06 డైరెక్టర్ల కు గాను 26 మంది నామినేషన్ వేయగా నలుగురు ఉపసంహరించు కున్నారు . మొత్తం తొమ్మిది డైరెక్టర్లకు పోటీ జరుగుతుందని అదే విధంగా తుది పోరులో పోటి పడుతున్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించామని ఎన్నికల అధికారి తెలిపారు.

## అడ్డ గూడూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 18** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ లో భాగంగా గురువారం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోలబోయిన లింగయ్య యాదవ్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదాన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు ఇస్తామని మొదటి విడుతగ లక్ష రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. అనంతరం రైతు రుణమాఫీ సందర్భంగా రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సత్యనారాయణ మాజీ సర్పంచ్ జోజి కురాకుల యాదగిరి వల్లంబట్ల రవీందర్ బాలెంల సాగర్ మంటిపల్లి గంగయ్య బాలెంల సురేష్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు గ్రామస్థులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com